క్లుప్తంగా...

మదన్‌మోహన్‌కు డాక్టరేట్



గన్‌ఫౌండ్రీ: శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.మదన్‌మోహన్‌కు డాక్టరేట్ దక్కింది. ఆన్ ఎఫిసియంట్ అట్రిబ్యూట్ బేసడ్ ఎన్క్రిప్షన్ స్కీమ్ ఫర్ సెక్యూర్ ఆక్సెస్ ఇన్ క్లౌడ్ అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనలకు గాను జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను శనివారం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పరిశోధనలకు అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేస్తానని తెలిపారు.

‘ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక లక్ష 20 వేల మందికి శిక్షణ’



యాకుత్‌పురా: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 2014లో ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు తమ లక్ష 20 వేల మంది నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా, ఉపాధి, నైపుణ్య కోర్సుల్లో శిక్షణ అందించమని ప్రభుత్వ రంగా సెట్విన్ శిక్షణ సంస్థ ఎండీ. కె. వేణుగోపాల్‌రావు తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం పురానీహవేలిలోని సంస్థ ప్రధాన కార్యలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 2022–23 వార్షిక విద్యా సంవత్సరంలో పలు కోర్సుల్లో శిక్షణ పూర్తిచేసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయన మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెట్విన్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు దేశా, విదేశాల్లోని పలు ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో సంస్థ ముందంజలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మహ్మద్ అబ్దుల్ మోయిజ్, సూపరింటెండెంట్ పీబీఎస్ ప్రసాద్‌రావు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ హద్దుల ఏర్పాటు

ఎస్‌ఐలకు సెక్టార్ల కేటాయింపు

బంజారాహిల్స్: నూతనంగా ఏర్పడిన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ సరిహద్దులు ఏర్పాటు చేయడమే కాకుండా సెక్టార్ల వారీగా ఎస్‌ఐలకు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు ఫిలింనగర్ పీఎస్‌పరిధిలో బంజారాహిల్స్, గోల్కొండ, జూబ్లీహిల్స్ పరిధిలోని కొన్ని ప్రాంతాలు ఉండేవి. పౌరులకు పోలీసు సేవలను మరింత దగ్గర చేసేందుకు వీలుగా ఫిలింనగర్ పీఎస్‌ను ఏర్పాటు చేశారు. స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా రామకృష్ణ (87126 61492) అడ్మిన్ ఎస్‌ఐగా రాఘవేందర్‌రెడ్డిని (87126 61497) నియమించారు. డీఎస్‌ఐగా జైతారం శ్రీకాంత్‌రెడ్డి (87126 61496) వ్యవహరించనున్నారు.

సెక్టార్–1: ఎస్‌ఐ మైసారి సతీష్‌కుమార్, ఫోన్: 87126 61494

పరిధి: బంజారాహిల్స్ రోడ్ నెం.12 ఓమెగా ఆస్పత్రి, డీ. శ్రీనివాస్ ఇంటి నుంచి కుడి వైపుకు, హకీంపేట కుంట, విరాట్‌నగర్, హకీంషా కాలనీ, ఒయాసిస్ ఇంటర్నేషనల్ స్కూల్, నాలా మీదుగా హకీంపేట, నిజాం కాలనీ, టీటీడీ టెంపుల్, అపోలో ఆస్పత్రి, ఎమ్మెల్యే కాలనీలో కొంత భాగం , ఫిలింనగర్ సైట్–2, లోటస్‌పాండ్, దీన్‌దయాల్‌నగర్, వినాయకనగర్, బండారు బాల్‌రెడ్డి నగర్, బాబు నాయుడు నగర్, బసవతారకనగర్, మహాత్మాగాంధీనగర్, అంబేడ్కర్‌నగర్, మినీ జానకీ నగర్, మినీ బృందావన్ కాలనీ.



ఎస్‌ఐలను పరిచయం చేసుకుంటున్న కమిషనర్ సీవీ ఆనంద్ (ఫైల్)

సెక్టార్–2 ఎస్‌ఐ బి.హరీశ్వర్‌రెడ్డి, ఫోన్: 9704289603

పరిధి: అపోలో బస్టాప్ నుంచి అపోలో జంక్షన్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చౌరస్తా, జూబ్లీహిల్స్ రోడ్ నెం 86, ఫిలింనగర్ రోడ్ నెం. 13 నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నెం. 82, గౌతంనగర్, ఛత్రపతి శివాజీనగర్, భగత్‌సింగ్ కాలనీ, ఎమ్మార్సీ కాలనీ, పటేల్‌నగర్, దుర్గా భవానీనగర్, స్వామి వివేకానంద నగర్, అంబేడ్కర్‌నగర్, బీజేఆర్ నగర్, నవ నిర్మాణ్ నగర్, సినార్ వ్యాలీ, ఫాల్కన్ కాలనీ, వెటర్నరీ కాలనీ, భరణి లే అవుట్, జూబ్లీహిల్స్ రోడ్ నెం. 78 బాటా షోరూం నుంచి న్యాయవిహార్, రామానాయుడు స్టూడియో, పద్మాలయ స్టూడియో, పద్మాలయ అంబేడ్కర్‌నగర్, నారాయణమ్మ కాలేజీ, ఫిలింనగర్ కల్చరల్ సెంటర్, ఫిలింనగర్ జంక్షన్ నుంచి సినార్ వ్యాలీ వరకు.

సెక్టార్–3 ఎస్‌ఐ ఎ.గణేష్‌గౌడ్, ఫోన్: 8712661087

పరిధి: సమత కాలనీ, ఎస్‌ఏ కాలనీ, గోల్డెన్ సాండ్ కాలనీ, విరాట్‌నగర్, సూర్యనగర్ కాలనీ, ఆదిత్య నగర్ కాలనీ, ఆడమ్స్ కాలనీ, రాహుల్ కాలనీ, అజీజ్‌బాగ్ కాలనీ, అరవింద్‌నగర్ కాలనీ, జానకీనగర్, మినీ జానకీ నగర్, ఖాజాగుల్షన్ కాలనీ, బృందావన్ కాలనీ, డీలక్స్ కాలనీ, సబ్జా కాలనీ.

సెక్టార్–4 ఎస్‌ఐ గవ్వాగి వినోద్ కుమార్, ఫోన్: 8712661089

పరిధి: సీతానగర్ కాలనీ, షేక్‌పేట విలేజ్, సక్కుబాయి సొసైటీ, ఓయూ కాలనీ, వివేకానంద నగర్ కాలనీ, మారుతినగర్, జైహింద్ నగర్ కాలనీ, వినోబానగర్ ఫేజ్–2, గ్రీన్‌వ్యాలీ హిల్స్, అల్ హమ్రా కాలనీ, ద్వారకానగర్ కాలనీ.

సెక్టార్–5 పి.ఎస్‌ఐ పి.విజయ్‌కుమార్: 8712661495

అలిజాపూర్ బంజారీ దర్వాజా, గుల్షన్ కాలనీ, మినీ గుల్షన్ కాలనీ, డైమండ్ హిల్స్ కాలనీ, తేజా కాలనీ, లక్ష్మణ్‌నగర్, సత్యా కాలనీ, సీతానగర్ పార్ట్, హరిజన బస్తీ, ఐకమత్యానగర్, దత్తాత్రేయ నగర్, వినోబానగర్ ఫేజ్–1 వినాయకనగర్, ఫ్రెండ్స్ కాలనీ.

గ్యాన్‌బాగ్ కాలనీలో త్వరలోనే అధునాతన కమ్యూనిటీహాల్



మాట్లాడుతున్న మంత్రి తలసాని, బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ తదితరులు

అబిడ్స్: గ్యాన్‌బాగ్ కాలనీలో త్వరలోనే అధునాతన కమ్యూనిటీహాల్ నిర్మాణం చేపడుతామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గం నలుమూలలా కోట్లాది రూపాయాల అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ ఆధ్వర్యంలో జరిగిన గ్యాన్‌బాగ్ కాలనీ అసోసియేషన్ సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. అనంతరం నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. గ్యాన్‌బాగ్ కాలనీలో వేగవంతంగా కాలనీవాసులు సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతామన్నారు. మంత్రి తలసాని అండదండలతోనే గోషామహల్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, బీఆర్‌ఎస్ నాయకులు పూజవ్యాస్ బిలాల్, ముఖేష్ సింగ్, కోతి శైలేష్ కురుమ, ఆల పురుషోత్తమ్‌రావు సంతోష్ గుప్తా, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన పోలీస్‌స్టేషన్లు ప్రారంభం

సంతోష్‌నగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట నూతన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లను సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ప్రారంభించారు. సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లుగా విక్రమ్ సింగ్, నాగార్జునతో పాటు ఎస్సైలు, సిబ్బంది బాధ్యతలు స్వీకరించారు.

ఘనంగా మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు



వేడుకల్లో ఎర్రోళ్ల శ్రీనివాస్, డీహెచ్ శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు

సుల్తాన్‌బజార్: తెలంగాణ ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు కోఠి డీఎంహెచ్‌ఎస్ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ గడాల శ్రీనివాసరావు, ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు హాజరై భారీ కేక్ కట్‌చేసి మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎన్జీఓస్ ఎంహెచ్‌ఎస్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు మామిడి ప్రభాకర్, హరిజనార్ధన్‌తో పాటు పెద్ద ఎత్తున అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

సన్మానం



శంకర్ మహాదేవన్‌కు జ్ఞాపిక అందిస్తున్న బీజేపీ నాయకులు యోగిరాజ్ సింగ్ తదితరులు

గోల్కొండ: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటం భారతదేశ చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గదని ప్రముఖ గాయకుడు శంకర్ మహాదేవన్ అన్నారు. శనివారం గోల్కొండ కోటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వచ్చిన ఆయనను బీజేపీ నాయకులు జ్ఞాపికను అందించి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు పి. యోగిరాజ్ సింగ్, బి. శ్రీకాంత్ చారి, అమ్మవార్ల వృత్తిపనిసంఘం అధ్యక్షుడు బి. సాయిబాబా చారి తదితరులున్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



గోల్కొండ: కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం జరిగాయి. ఈ వేడుకల్లో తెలంగాణ సాంస్కృతికి అద్దంపట్టే కార్యక్రమాలు నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, తలలపై బోనంతో మహిళల ఊరేగింపు, అమ్మవారికి మొక్కులు చెల్లించుకునే మహిళలు తదితర కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురిపై కేసు

అబిడ్స్: గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున రాత్రివేళలో వాహనాలను తనిఖీ చేసి మద్యం తాగినవారిపై కేసులు నమోదు చేశారు. వంద ఫీట్ల రహదారిపై ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 6 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ గురునాథ్ నాయక్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనదారులు తమ ప్రాణాలను పరిగణలోకి తీసుకుని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు.



డ్రంకెన్ డ్రైవ్‌లో కేసులు నమోదు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ గురునాథ్ నాయక్

అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభిస్తాం

చాంద్రాయణగుట్ట: ఎంతో చరిత్ర కలిగిన లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయ అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శనివారం సింహవాహిని ఆలయ నూతన కమిటీ సభ్యులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి, విస్తరణ పనుల కోసం సీఎం కేసీఆర్ రూ.10 కోట్లను మంజూరు చేశారని చెప్పారు. ఆలయ అభివృద్ధి కోసం పరిసరాల్లోని స్థల సేకరణ ప్రక్రియ జరుగుతుందని.. అది పూర్తి కాగానే పనులు చేపట్టనున్నట్లు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో చైర్మన్ రాజేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మారుతీరావు, కోశాధికారి సురేందర్‌ముదిరాజ్, అరవింద్ కుమార్‌గౌడ్ ఉన్నారు.



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో సింహవాహిని ఆలయ ప్రతినిధులు

హజ్ యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌యాదవ్



సాక్షి, సిటీబ్యూరో: హజ్ యాత్రకు వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హోం మంత్రి మహమూద్ అలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. శనివారం నాంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక హజ్‌యాత్రికుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. గతంలో హజ్ కమిటీకి కేవలం రూ.కోటిన్నర కేటాయిస్తే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం రూ.3 కోట్లు కేటాయిస్తున్నట్లు గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ హజ్ కమిటీ యాత్రికులకు అన్ని రకాల వసతులు కల్పించడంతో మొదటి స్థానంలో ఉందన్నారు. హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీం, హజ్ కమిటీ ఈవో బి.షఫీవుల్లా, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ పాల్గొన్నారు.

ప్రార్థనలతో మానసిక ప్రశాంతత: ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: ప్రార్థనలు మానసిక ప్రశాంతతను లభిస్తుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన నానల్‌నగర్ డివిజన్‌లోని ఖాదర్‌బాగ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఖాదర్‌బాగ్, ఇంద్రానగర్ బస్తీవాసులతో సమావేశమయ్యారు. మజ్లిస్ నాయకుడు షబ్బీర్‌ఖాన్ ఖాదర్‌బాగ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన కోరిక మేరకు ఖాదర్‌బాగ్, ఇంద్రానగర్‌కు కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయించారన్నారు. ఖాదర్‌బాగ్‌లో పాత డ్రైనేజీ స్థానంలో కొత్త డ్రైనేజీ వేయించడం జరిగిందని, అదే విధంగా నల్లాలో వచ్చే నీటికి ఎటువంటి కోతలు లేకుండా నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇంద్రానగర్‌లోని పేద బడుగు వర్గాలకు, దళితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల పథకాలను మంజూరు చేయించానని అన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, ఖతాల్ పాల్గొన్నారు.



సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌసర్ తదితరులు

ఘనంగా ‘ది చెన్నై సిల్క్స్’ 6వ వార్షికోత్సవం



సాక్షి, సిటీబ్యూరో: మెహిదపట్నంలోని ది చెన్నై సిల్క్స్ శ్రీ కుమారన్ తంగమళిగై 6వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆరేళ్లుగా మమ్మల్ని ఆదరిస్తున్న కస్టమర్లకు ఎప్పటికీ రుణపడి ఉంటామని నిర్వాహకులు తెలిపారు. ఎప్పుడూ సరికొత్త డిజైన్లతో అన్ని వర్గాల వారికి అందుబాటు ధరల్లో ఉంటాయని పేర్కొనారు. 6వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి రూ.3 వేల కొనుగోలుపై ఒక బహుమతి అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్, బ్రాంచ్ మేనేజర్ నాజర్, ఆర్ మహేష్, ఏజీఎం, మేనేజర్లు వినయ్, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులన్నీ పూర్తయ్యేలా చూడాలి

నాంపల్లి: మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌పై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్–సెషన్స్ జడ్జి ప్రేమవతి నేతృత్వం వహించారు. మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు యూనిట్, మనోరంజన్ కాంప్లెక్స్ యూనిట్, సికింద్రాబాద్ కోర్టు కాంప్లెక్స్‌లకు చెందిన జ్యుడిషియల్ ఆఫీసర్లు హాజరయ్యారు. సెషన్స్ జడ్జి ప్రేమవతి మాట్లాడుతూ.. జూన్ 10న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కేసులన్నీ సాధ్యమైనంత వరకు ఈ లోక్ అదాలత్‌లో పూర్తయ్యేలా చూడాలని కోరారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ పాల్గొన్నారు.



జ్యుడిషియల్ అధికారులతో సమావేశమైన సెషన్స్ జడ్జి ప్రేమవతి

ఉమ్మడి కుటుంబంతోనే మానసిక సంతోషం

అబిడ్స్: ఉమ్మడి కుటుంబాలతోనే మనిషికి మానసిక సంతోషం, ఉల్లాసం కలుగుతుందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా పేర్కొన్నారు. బలగం సినిమా తరహాలో ధూల్‌పేట రహింపురాలో మాడిశెట్టి కృష్ణవేణి, నాగయ్యగుప్తా కుటుంబ సభ్యులంతా ఏకమై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆటా పోటీలు నిర్వహించి అందరిని ఆనంద పరిచారు. ఈ సందర్భంగా మాడిశెట్టి సదానందం గుప్తా మాట్లాడుతూ.. బలగం సినిమా ప్రజల్లో ఐక్యతను చాటిందన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండేందుకు కలిసి ఉండడమే గొప్ప వరంగా భావించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి చంద్రకళ, మాడిశెట్టి సత్యనారాయణ గుప్తా, ప్రభావతి, మాడిశెట్టి రమేష్‌గుప్తా, రమాదేవి పాల్గొన్నారు.



కుటుంబ బలగంలో పాల్గొన్న మాడిశెట్టి సదానందం గుప్తా తదితరులు

‘20 రోజుల పాటు ఉత్సవాలు చేపడుతాం’



అబిడ్స్: టీఎన్జీఓస్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జోరుగా తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు చేపడుతున్నట్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని శనివారం పేర్కొన్నారు. 20 రోజుల పాటు తాము ఉత్సవాలు చేపడుతామన్నారు. హైదరాబాద్ జిల్లాలోని పలువురు ఉద్యోగులతో ఆయన భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ముజీబ్ హుస్సేని మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లల్లో చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా జరుగలేదన్నారు. పలు రాష్ట్రాలు కేసీఆర్ ప్రభుత్వ పథకాలను ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. విక్రమ్‌కుమార్, కేఆర్.రాజ్‌కుమార్, బాల్‌రాజ్, దేవేందర్, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, రజ్వి, కృష్ణ, కుత్బుదీన్ పాల్గొన్నారు.

ప్రజలకు రౌండ్ ది క్లాక్ పద్ధతిలో పోలీసు సేవలు

అబిడ్స్: ప్రజల సౌకర్యార్థమే రౌండ్ ది క్లాక్ పద్ధతిలో పోలీసులు సేవలు అందించేందుకే నూతన పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశామని సౌత్‌వెస్ట్ జోన్ డీసీపీ కిరణ్‌ఖారే పేర్కొన్నారు. గుడిమల్కాపూర్ కొత్త పోలీస్‌స్టేషన్ ఏర్పాటు కావడంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ కిరణ్‌కారే, ఏసీపీ సతీష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఎం.రవిని స్థానికులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ కిరణ్‌ఖారే మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు పోలీసులు మరింత దగ్గరయ్యేందుకు కృషి చేస్తామన్నారు.

